
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 7 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-




## ఇప్పటికే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా హెచ్‌ఎంపీవీ..

- దేశంలో మూడు హెచ్‌ఎంపీవీ కేసులు నమోదు
- బాంబ్ పేల్చిన ఐసీఎంఆర్
- హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ ఇప్పటికే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 'సర్క్యులేషన్'లో ఉంది
- శ్వాసకోశ వ్యాధుల పెరుగుదలను ఎదుర్కొనేందుకు భారత్ సన్నద్ధంగా ఉంది
- వైరస్ వ్యాప్తి పరిస్థితిని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడి

# రాష్ట్రాభివృద్ధికి సహకరించండి



- మోదీ ముందు చిట్టా విప్పిన రేవంత్...
- బందర్ పోర్ట్‌కు రైల్వే లైన్‌కు అనుమతి ఇవ్వాలి
- తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉంది
- ఎలక్ట్రిక్ వేహికిల్ తయారీకి అనుమతి ఇవ్వాలి
- రీజనల్ రింగ్ రోడ్డు 374 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతోంది
- రీజనల్ రైల్ అవసరం కూడా ఉంది

హైదరాబాద్

చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా వర్చువల్‌గా చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ పాల్గొని ప్రసంగించారు. రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధానికి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. బందర్ పోర్ట్‌కు రైల్వే లైన్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా - మిగతా3లో




### ఎయిర్‌పోర్టును తలపించేలా

## చర్లపల్లి రైల్వే స్టేషన్

- చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ
- ఓఆర్ఆర్‌కు అత్యంత సమీపంలో చర్లపల్లి ఉంది
- తెలంగాణ ప్రగతిలో ఇది అత్యంత కీలకంగా మారబోతుంది
- సోలార్ స్టేషన్‌గా దీన్ని అభివృద్ధి చేశారు
- భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నాం
- కోట్లాది మందిని వందేభారత్ రైళ్లు గమ్యం చేరుస్తున్నాయి

హైదరాబాద్

సర్వ హంగులతో స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నాలజీతో అధునాతనంగా నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను సోమవారం మధ్యాహ్నం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చ్యువల్‌గా - మిగతా3లో




## డాకింగ్ టెస్ట్‌ను వాయిదా వేసిన ఇస్రో

- మళ్లీ నిర్వహించేది ఎప్పుడో తెలుసా..?
- షెడ్యూల్ ప్రకారం డాకింగ్ ప్రక్రియ ఈ నెల 7న జరగాల్సి ఉండగా.. 9వ తేదీకి వాయిదా
- తొలిసారిగా డాకింగ్ టెస్ట్‌ను నిర్వహించనున్నది.
- భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ త్వరలో చంద్రయాన్-4 మిషన్‌కు సిద్ధమవుతుంది
- చంద్రుడిపై నమూనాలను సేకరించనున్నది


## కేటీఆర్‌పై కేసు పెడితే రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు

- అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు
- సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తాం



## తెలంగాణ ఓటర్లు.. 3.35 కోట్లు

- సవరించిన జాబితా వెల్లడించిన ఈసీ
- తెలంగాణలో కొత్త ఓటరు జాబితాను విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- సవరించిన ఓటరు జాబితాను విడుదల చేసిన ఎన్నికల సంఘం
- మొత్తం 3,35,27,925 మంది ఓటర్లు
- 1,66,41,489 మంది పురుష... 1,68,67,735 మంది మహిళా ఓటర్లు
- శేరిలింగంపల్లిలో అత్యధికంగా 7,65,982 మంది ఓటర్లు



హైదరాబాద్

తెలంగాణకు సంబంధించి సవరించిన ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఆ జాబితా ప్రకారం.. రాష్ట్రంలో మొత్తం 3,35,27,925 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 1,66,41,489 మంది పురుష ఓటర్లు, 1,68,67,735 మంది మహిళా ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. అదేవిధంగా మరో 2,829 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కూడా రాష్ట్రంలో ఉన్నారు. ఈ మొత్తం ఓటర్లలో 18 నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సున్న ఓటర్లు 5,45,026 మంది కాగా, 85 ఏళ్లు దాటిన వృద్ధ ఓటర్ల సంఖ్య 2,22,091 గా ఉన్నది. ఎన్ఆర్ఐ ఓటర్లు 3,591 మంది ఉన్నారు. ప్రత్యేక ప్రతిభావంతులైన ఓటర్లు 5,26,993 మంది ఉన్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఇక - మిగతా3లో



## కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో ఎన్నికల బాండ్లు ఇచ్చింది

- గ్రీన్‌కో 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చింది
- 2023లో ఫార్ములా ఈ రేసు జరిగింది.
- కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో బాండ్లు ఇచ్చింది
- ఫార్ములా ఈ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయింది
- అందుకే మరుసటి ఏడాది స్పాన్సర్‌షిఫ్ నుంచి తప్పుకుంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్ఎస్ పార్టీకి రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. గ్రీన్‌కో 2022లో - మిగతా3లో

# చేతిలో పెట్టు ఎంతైనా కట్టు

షణ్ముఖ వెలుగు చందా నగర్ ప్రతినిధి జనవరి 06



జిహెచ్ఎంసి సెక్షన్ అధికారి సహకారంతో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ షెడ్డు నిర్మాణం చందా నగర్ డివిజన్ పరిధిలో దీప్తి శ్రీ నగర్ లోని రోడ్ నెంబరు 2 ఆర్టీసి కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుండా దాదాపు 400 గజాల లో భారీ షెడ్డు నిర్మాణం చేస్తున్నారు ఇట్టి అక్రమ నిర్మాణం పైన స్థానికులు భారీ ఎత్తున ఫిర్యాదులు చేసినా జిహెచ్ఎంసి అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉంటున్నారు. ఓ సెక్షన్ అధికారి అయితే ఫిర్యాదు దారులను బెదిరించడం గమనార్హం. ఇట్టి షెడ్డు నిర్మాణం చేస్తున్న నిర్మాణ దారుడు గతంలో కూడా ఇలాగే ఏలాంటి అనుమతులు లేకుండా ఇదే దీప్తి శ్రీనగర్ లో రెండు షెడ్లు నిర్మించి వ్యాపారం చేస్తున్నాడు అతనికి ఇలాంటి వ్యవహారాలు అలవాటు అయినాయి కాబట్టి జిహెచ్ఎంసి అధికారులను లొంగదీసుకుని అనుమతులు లేకుండా షెడ్డు నిర్మాణం చేస్తున్నాడు. ఇట్టి నిర్మాణం వలన ప్రజలకు ప్రభుత్వానికి ఎంతో నష్టం చేకూరుతుంది జిహెచ్ఎంసి ఆదాయానికి భారీ ఎత్తున గండి పడుతుంది. కావున వెంటనే సంబంధిత అధికారులు అయిన డిప్యూటీ కమిషనర్ ఎసిపి పరిశీలించి ఇట్టి అక్రమ నిర్మాణం పైన చర్యలు తీసుకుంటూ ప్రజల ఫిర్యాదులను పట్టించుకోని సెక్షన్ అధికారి పైన కూడా చర్యలు తీసుకోవాలని కోరిన స్థానిక ప్రజలు, మిద్దెల మల్లారెడ్డి




## ప్రెస్‌మీట్‌లో కంటతడి పెట్టిన ఢిల్లీ సీఎం

- రాజకీయాలు ఇంతగా దిగజారిపోవడంపై ఆవేదన
- చేసిన పనుల ఆధారంగా ఓట్లు అడగొచ్చు
- కానీ మా తండ్రిగారిని అవమానించడం సరికాదు"
- ఎలక్షన్ల కోసమని తన తండ్రిపై ఆయన (బిధూరి) బురద చల్లుతారా?

# డాకింగ్ టెస్ట్‌ను వాయిదా వేసిన ఇస్రో

స్పాడెక్స్ మిషన్‌లో భాగంగా నిర్వహించిన డాకింగ్ టెస్ట్‌ను ప్రస్తుతానికి వాయిదా వేసినట్లు భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో తెలిపింది. షెడ్యూల్ ప్రకారం డాకింగ్ ప్రక్రియ ఈ నెల 7న జరగాల్సి ఉండగా.. 9వ తేదీకి వాయిదా వేసినట్లు పేర్కొంది. డాకింగ్ ప్రక్రియను వాయిదాకు గల కారణాలను వెల్లడించలేదు. కేంద్ర ఎర్త్ సైన్స్ మంత్రి జితేంద్ర సింగ్ స్పాడెక్స్ మిషన్‌కు ఇండియన్ డాకింగ్ టెక్నాలజీగా నామకరణం చేశారు. ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో ఇస్రో ఈ మిషన్‌ను చేపట్టింది. తొలిసారిగా డాకింగ్ టెస్ట్‌ను నిర్వహించనున్నది. మిషన్‌లో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన ఉపగ్రహాలను భూమి తక్కువ కక్ష్యలో ఒకదానితో మరొకదాన్ని ఇస్రో అనుసంధించనున్నది. ఇప్పటి వరకు, రష్యా, అమెరికా, చైనాకు మాత్రమే క్లిష్టమైన ఈ సాంకేతిక టెక్నాలజీ అందుబాటులో ఉన్నది.

ఇస్రో సైతం ఈ ఘనతను సాధించేందుకు రెడీ అవుతున్నది. ఇందులో ఇస్రో విజయవంతమైన డాకింగ్ టెక్నాలజీ కలిగిన నాలుగో దేశంగా భారత్ చరిత్ర సృష్టించనున్నది. ప్రక్రియలో భాగంగా దాదాపు గంటకు 28,800 కిలోమీట్ల వేగంతో ప్రయాణించే రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను అనుసంధానం చేస్తారు. టెస్ట్‌లో సెన్సార్ సెట్‌ని ఉపయోగించి ఉపగ్రహాల వేగాన్ని తగ్గించి.. ఆ తర్వాత ఒకదానితో ఒకటి అనుసంధానిస్తారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. భారతీయ డాకింగ్ మెకానిజంపై ఇస్రో ఇప్పటికే పేటెంట్ తీసుకుంది. డాకింగ్ అనేది సంక్లిష్టమై పక్రియ. ఎందుకంటే రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను కక్ష్యలో ఉంచాలి. ముఖ్యంగా ఒకదానితో మరొకటి ఢీకొట్టకుండా చూడాల్సి ఉంటుంది.




భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ త్వరలో చంద్రయాన్-4 మిషన్‌కు సిద్ధమవుతుంది. చంద్రుడిపై నమూనాలను సేకరించనున్నది. ఈ మిషన్‌ను రెండు విడుతలుగా చేపట్టనున్నది. ఈ క్రమంలో డాకింగ్‌లో నైపుణ్యం సాధించడం తప్పనిసరని ఇస్రో చీఫ్ సోమనాథ్ వెల్లడించారు. ఇక స్పాడెక్స్ మిషన్‌లో భాగంగా డిసెంబర్ 30న శ్రీహరికోటలోని లాంచ్‌ప్యాడ్ నుంచి పీఎస్ఎల్వీ సీ-60 వాహహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. ఎస్‌డీఎక్స్01(చేజర్), ఎస్‌డీఎక్స్02(టార్గెట్) అనే 440 కిలోలు ఉన్న రెండు చిన్న ఉపగ్రహాలను ఈ వాహకనౌక నిర్ణీత భూ దిగువ కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. వీటిని భూమికి 470 కిలోమీటర్ల ఎత్తులో ఈ రెండింటినీ 3 మీటర్ల సమీపానికి చేర్చి డాకింగ్ ప్రక్రియ నిర్వహించనున్నారు.

# ఇప్పటికే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా హెచ్ఎంపీవీ

**న్యూఢిల్లీ:** దేశంలో అత్యున్నత మెడికల్ బాడీ అయిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) బాంబు పేల్చింది. హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ ఇప్పటికే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 'సర్క్యులేషన్'లో ఉందని హెచ్చరించింది. అయితే శ్వాసకోశ వ్యాధుల పెరుగుదలను ఎదుర్కొనేందుకు భారత్ సన్నద్ధంగా ఉందని తెలిపింది. దేశంలో మూడు హెచ్ఎంపీవీ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. కాగా, భారత్‌తో సహా అనేక దేశాల్లో హెచ్ఎంపీవీతో సంబంధం ఉన్న శ్వాసకోశ వ్యాధుల కేసులు నమోదైనట్లు ఐసీఎంఆర్ తెలిపింది. ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఐడీఎస్పీ) నెట్‌వర్క్, ఐసీఎంఆర్ డేటా ప్రకారం ఇన్ఫ్లూఎంజా లేదా తీవ్రమైన శ్వాసకోశ అనారోగ్యంలో అసాధారణ కేసుల పెరుగుదల పరిస్థితి దేశంలో లేదని పేర్కొంది. ఈ వైరస్ వ్యాప్తి పరిస్థితిని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించింది. అలాగే హెచ్ఎంపీవీ వ్యాప్తి ట్రెండ్‌ను ఈ ఏడాది అంతా ఐసీఎంఆర్ ట్రాక్ చేస్తుందని వివరించింది.

**కర్ణాటకలో హెచ్ఎంపీవీ కేసులు..**
**అప్రమత్తమైన ఢిల్లీ ప్రభుత్వం**

కర్ణాటక రాజధాని బెంగళూరులో, గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలో హెచ్ఎంపీవీ కేసులు నమోదైన నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్‌ను అడ్డుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆరోగ్య, కుటుంబసంక్షేమ శాఖలకు ఢిల్లీ ఆరోగ్యశాఖ మంత్రి సౌరభ్ భరద్వాజ్ ఆదేశాలు జారీచేశారు. శ్వాసకోశ సంబంధ అనారోగ్యానికి దారితీసే ఈ వైరస్ విస్తృతమైతే తీసుకోవాల్సిన చర్యలపై అన్ని ఆస్పత్రులు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యమంత్రి భరద్వాజ్ సూచించారు. ఈ వైరస్ కట్టడికి సంబంధించిన చర్యలపై అప్‌డేట్స్ కోసం ఢిల్లీ ఆరోగ్య కుటుంబసంక్షేమ శాఖ ఎప్పటికప్పుడు కేంద్ర ఆరోగ్య శాఖతో సంప్రతింపులు జరుపుతుండాలని ఆయన ఆదేశించారు. ఈ విషయంలో ఏమాత్రం తాత్సారం చేయవద్దని హెచ్చరించారు. వైరస్‌కు సంబంధించి ఎలాంటి అప్‌డేట్స్ ఉన్నా తక్షణమే తన



దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. వైరస్‌ను అడ్డుకునే ఏర్పాట్లకు సంబంధించి ఎలాంటి ఆదేశాలు, సూచనలు కావాలన్నా తనను ఫోన్‌లో సంప్రదించాలని ఆదేశించారు. ప్రతిరోజు మూడు ఆస్పత్రులను తనిఖీ చేయాలని, సంబంధిత రిపోర్టులను ఎప్పటికప్పుడు తనకు పంపించాలని ఢిల్లీ ఆరోగ్య కార్యదర్శికి మంత్రి ఆదేశాలు జారీచేశారు.

**వైరస్ పట్ల అప్రమత్తం..**

అయితే ప్రస్తుతం చైనాలో వ్యాపిస్తున్న హెచ్ఎంపీవీ.. అదే జాతి ఇదేనా అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు. మరోవైపు మహారాష్ట్ర ప్రభుత్వం కూడా హెచ్చరికలు జారీ చేసింది. హెచ్ఎంపీవీ.. కి సంబంధించి ఆరోగ్య శాఖ ఒక సలహా జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలనేది ఇప్పుడు తెలుసుకుందాం. ఈ క్రమంలో హెచ్ఎంపీవీ.. సంక్రమణ ఇప్పటికే భారతదేశంతో సహా అనేక దేశాలలో వ్యాపిస్తోందని, వివిధ దేశాలలో సంబంధిత శ్వాసకోశ వ్యాధుల కేసులు నమోదయ్యాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో అందుబాటులో ఉన్న అన్ని మార్గాల ద్వారా వైరస్ వ్యాధిగ్రస్తుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

**హెచ్ఎంపీవీ.. వైరస్ విషయంలో పాటించాల్సిన జాగ్రత్తలు**

1. తుమ్మేటప్పుడు, దగ్గుతున్నప్పుడు రుమాలు, గుడ్డ ఉపయోగించడం
2. దగ్గు, జలుబుతో బాధపడేవారు బహిరంగ ప్రదేశాలకు దూరంగా ఉండాలి
3. ఆల్కహాల్ ఆధారిత శానిటైజర్ ఉపయోగించండి
4. కరచాలనం చేయకూడదు
5. ఒకే రుమాలను అనేక మంది ఉపయోగించవద్దు
6. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయడం ఆపండి
7. ఇన్ఫెక్షన్ వస్తే సొంతంగా మందులు తీసుకోవాలి

## లోయలో పడిన బస్సు..
## నలుగురు మృతి, 32 మందికి గాయాలు



**తిరువనంతపురం:** బస్సు లోయలో పడిన దుర్ఘటనలో నలుగురు ప్రయాణికులు మరణించగా.. మరో32 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన కేరళలోని కొటరక్కర-దిండిగల్ జాతీయ రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని.. సహాయక చర్యలు చేపట్టారు. అందులోభాగంగా క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వారిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే బ్రేక్ ఫెయిల్ కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీస్ ఉన్నతాధికారులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడులోని తాంజావూర్ పర్యటనకు వెళ్లిన యాత్రికులు తిరిగి స్వస్థలం అలప్పుజా జిల్లాలోని మావెలిక్కరకు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందన్నారు. ఇడుక్కి జిల్లాలోని కల్లివాయల్ ఎస్టేట్ సమీపంలో ఈ రోజు ఉదయం ఈ దుర్ఘటన చోటు చేసుకుందని వివరించారు. ఈ ప్రమాదంలో మరణించిన నలుగురు మృతులు.. అరుణా హరి (55), రామ్మోహన్ (40), సంగీత (45), బిందు ఉన్నితాన్ (59)గా గుర్తించామన్నారు. వీరంతా మావెలిక్కర వాసులను చెప్పారు. పర్వత ప్రాంతంలో మలుపు తిరిగే క్రమంలో బస్సు బ్రేకులు ఫెయిల్ అయి.. అదుపు తప్పి 70 అడుగుల లోతు ఉన్న భారీ లోయలోకి పడి పోయిందన్నారు. స్థానికులు, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, విపత్తు నిర్వహణ సంస్థకు చెందిన సిబ్బంది సహాయంతో.. సహాయక చర్యలు చేపట్టామని పోలీస్ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ఈ ప్రమాదానికి గురైన బస్సు కేరళ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సు అని వారు పేర్కొన్నారు.

## ప్రెస్‌మీట్‌లో కంటతడి పెట్టిన ఢిల్లీ సీఎం



**న్యూఢిల్లీ:** బీజేపీ నేత రమేష్ బిధూరి తనపై చేసిన వ్యాఖ్యలపై ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి సోమవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కంటతడి పెట్టారు. రాజకీయాలు ఇంతగా దిగజారిపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. అతిషి ఇంటిపేరుపై బిధూరి చేసిన వ్యాఖ్యలు వివాదం కావడంతో ఆమె మీడియా ముందుకు వచ్చారు.

"రాజకీయాలు ఎందుకు ఇంతలా దిగజారిపోయాయి? ఆయన (బిధూరి) పదేళ్లుగా కల్కాజీ నియోజకవర్గానికి చేసిన పనులు ఉంటే వాటి గురించి చెప్పుకోవచ్చు. చేసిన పనుల ఆధారంగా ఓట్లు అడగొచ్చు. కానీ మా తండ్రిగారిని అవమానించడం సరికాదు" అని అతిషి ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి తన జీవితమంతా ఒక టీచర్‌గా పనిచేశారని, పేద, మధ్యతరగతికి చెందిన వేలాది మంది పిల్లలకు పాఠాలు చెప్పారని, ఇప్పుడు ఆయన వయస్సు 80 సంవత్సరాలని తెలిపారు. ఆయన నిజంగానే అస్వస్థతతో ఉన్నారని, ఎవరో ఒకరి సాయం లేకుండా నడవలేకపోతున్నారని చెప్పారు. ఎలక్షన్ల కోసమని తన తండ్రిపై ఆయన (బిధూరి) బురద చల్లుతారా? ఒక వృద్ధుడిపై నిందలు వేస్తారా? ఈ దేశ రాజకీయాలు ఇంతలా దిగజారిపోతాయని తాను ఎన్నడూ అనుకోలేదని అతిషి తెలిపారు.

**బిధూరి ఏమన్నారు?**

అతిషి ఇంటిపేరు 'మార్లేనా' అని.. 'సింగ్'గా పేరు మార్చుకున్నారని రోహిణిలో జరిగిన బీజేపీ పరివర్తన ర్యాలీలో బిధూరి అన్నారు. కల్కాజీ సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన అతిషి కొద్ది కాలం క్రితమే తన ఇంటిపేరును వదులుకున్నారని చెప్పారు. కల్గాజీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా రమేష్ బిధూరి పోటీ చేస్తున్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల దుశ్చర్య..
## మందుపాతర పేలి ఎనిమిది మంది జవాన్లు మృతి



**రాయ్‌పూర్ :** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడ్డారు. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులకు పేలుళ్లకు పాల్పడ్డారు. బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు మావోయిస్టులు పాల్పడ్డారు. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది డీఆర్‌జీ జవాన్లు ఉన్నారు. 8 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. జవాన్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. గాయపడ్డ జవాన్లను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అయితే కూంబింగ్ తర్వాత తిరిగి వెళ్తున్న జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని పేలుళ్లకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పేలుడు జరిగిన పరిసర ప్రాంతాల్లో పోలీసులు కూంబింగ్ చేపట్టారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఘటనను బస్తర్ రీజియన్ ఐజీ ధృవీకరించారు.

## ఢిల్లీ ఓటర్ల తుది జాబితాను విడుదల చేసిన ఈసీ

**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఓటర్ల తుది జాబితాను ఢిల్లీ ఎన్నికల కమిషన్ సోమవారంనాడు విడుదల చేసింది. అప్‌డేట్ చేసిన జాబితా ప్రకారం దేశ రాజధానిలో 1,55,24,858 మంది రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారు. వీరిలో 84,49,645 మంది పురుష ఓటర్లు, 71,73,952 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఓటర్ల జాబిజాలో లేనివారు 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం లేదని ఎన్నికల కమిషన్ తెలిపింది. ఎంత మంది కొత్త ఓటర్లను చేర్చారు, ఎంతమంది పేర్లను తొలగించారనే వివరాలు తాజా ఓటర్ల తాబితాలో ఈసీ పొందుపరిచింది. కాగా, మాజీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల పోటీ చేస్తున్న అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున ఓటర్లను తొలిగించారని ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ చేసిన ఆరోపణలను న్యూఢిల్లీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆఫీసర్ గత శనివారంనాడు తోసిపుచ్చారు.

# మహిళలకు రూ.2.500..
# ప్రకటించిన కాంగ్రెస్



**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ మహిళల కోసం "ప్యారీ దీదీ యోజన"ను ప్రకటించింది. ఈ స్కీమ్ కింద మహిళలకు నెలనెలా రూ. 2,500 ఆర్థిక సాయం అందనుంది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాన్ని అమలు చేస్తామని వాగ్దానం చేసింది. సోమవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఈ పథకాన్ని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు. కర్ణాటక మోడల్ తరహాలోనే 'ప్యారీ దీదీ' పథకాన్ని ఇక్కడ కూడా అమలు చేస్తామని, తొలి మంత్రివర్గ సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను ఖరారు చేస్తామని డీకే చెప్పారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్ల సంఖ్య గణనీయంగా ఉండటంతో పార్టీలన్నీ ప్రధానంగా మహిళా పథకాలపై దృష్టి సారిస్తున్నాయి. ఇటీవల మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని సాధించింది. ఈ విజయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ముఖ్యమంత్రి లడ్కీ బహిన్ యోజన' కీలక పాత్ర పోషించినట్టు రాజకీయ విశ్లేషకులు తేల్చిచెప్పారు.

**కాంగ్రెస్‌పై పెరుగుతున్న నమ్మకం**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుండటంతో ప్రజల్లోనూ నమ్మకం పెరిగినట్టు ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ తెలిపారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, జారా?ండ్, ఛత్తీస్‌గఢ్‌లలో ఏవైతే వాగ్దానాలు చేశామో వాటన్నింటిని అమలు చేశామని, ప్రజావిశ్వాసాన్ని పొందగలిగామని చెప్పారు. ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కలల్లో విహరిస్తుంటారని, 11 ఏళ్లుగా ఢిల్లీ పరిస్థితి దిగజారిందని, ఎడ్యుకేషన్ మోడల్, ఉచిత విద్యుత్, ఉచిత నీళ్లు, అవినీతిని అంతం చేయడం వంటి హామీలన్నీ పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరిలో జరగాల్సి ఉన్నాయి. ఢిల్లీలో 15 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలకు 60 సీట్లలో ఆప్ గెలుపొందగా, బీజేపీ 8 సీట్లు గెలుచుకుంది.

## మహాకుంభ్ ప్రయాగ్‌రాజ్ యుద్ధభూమిగా మారుతుంది.. ఖలిస్థానీ ఉగ్రవాది పన్నూన్ బెదిరింపులు



సిక్కు వేర్పాటువాద నాయకుడు, ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్ మరోసారి తీవ్ర బెదిరింపులకు పాల్పడ్డాడు. జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళాను అడ్డుకుంటామని హెచ్చరించాడు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరగనున్న ఈ మహాకుంభ మేళాపై దాడులు చేసి భగ్నం చేస్తామని బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ మేరకు హిందూత్వ భావజాలానికి వ్యతిరేకంగా 'చలో ప్రయాగ్‌రాజ్'కు పిలుపునిచ్చాడు. లఖ్‌నవూ, ప్రయాగ్‌రాజ్‌లోని విమానాశ్రయాల్లో ఖలిస్తానీ, కశ్మీరీ జెండాలను ఎగురవేయాలని ఆయన మద్దతుదారులను కోరాడు. 'మహాకుంభ ప్రయాగ్‌రాజ్ 2025 యుద్ధభూమిగా మారుతుంది' అంటూ తీవ్ర బెదిరింపులకు పాల్పడ్డాడు. కాగా, పన్నూన్ ఇలా బెదిరింపులకు పాల్పడటం ఇదేమీ మొదటిసారి కాదు. గతంలోనూ అనేక సార్లు ఇలాంటి హెచ్చరికలే చేశాడు. భారత్‌లో సిక్కు వ్యతిరేక అల్లర్లు జరిగి 40 ఏళ్లు కావొస్తున్న సందర్భంగా ఎయిర్ ఇండియా విమానాలపై దాడి జరిగే అవకాశం ఉందని వాటిలో సిక్కులు ప్రయాణించొద్దని, ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ మూసివేస్తారని, అయోధ్య రామ మందిరం పునాదుల్ని పెకిలిస్తాం వంటి బెదిరింపులకు పాల్పడ్డాడు. ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ ముస్తాబవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం 1,60,000 టెంట్లు, 1,50,000 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. 15,000 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తారు. 1,250 కిలోమీటర్ల పైప్‌లైనును సిద్ధం చేస్తున్నారు. 67 వేల ఎల్‌ఈడీ లైట్లు, 2 వేల సోలార్ లైట్లు, 3 లక్షల మొక్కలు ఏర్పాటవుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలు, ఆర్ఎఫ్ఐడీ రిస్ట్‌బ్యాండ్స్, యాప్ ట్రాకింగ్‌లతో భక్తులను లెక్కిస్తారు.

## 18 ఏళ్లు దాటిన వారు మాత్రమే

# లైసెన్సు కలిగి ఉండి వాహనాలు నడపాలి

మోటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ వాసుదేవ రావు

**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 06:** రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని 18 ఏళ్ల వయసు దాటిన వారు మాత్రమే లైసెన్సు కలిగి ఉండి వాహనాలు నడపాలని పెబ్బేరు మోటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ వాసుదేవ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన పెబ్బేరు పట్టణంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా పెబ్బేరు ఎంవిఐ వాసుదేవ రావు మోడల్ స్కూల్ లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించగా వారు కొన్ని ప్రదర్శనలను తయారు చేసి ట్రాఫిక్ నియామాలపై అవగాహన కల్పించారు. 18 ఏళ్లు దాటిన వారు మాత్రమే లైసెన్సు కలిగి ఉండి వాహనాలు నడపాలని, ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలని చెప్పారు. బైక్ పై వెళ్లేవారు హెల్మెట్ ధరించాలని, కారులో వెళ్లేవారు సీట్ బెల్టు వేసుకోవాలని చెప్పారు. మద్యం తాగి వెహికిల్ నగడపరాదని, బస్సులు, లారీలు నడిపే వారు పరిమితికి మించి వేగంగా వెళ్లకుండా ప్రయాణికులను కాని, సరుకును కాని సురక్షితంగా గమ్య స్థలానాలకు చేర్చాలని చెప్పారు. హెవీ వెహికిల్ నడిపేవారు తప్పకుండా హెవీ లైసెన్సు కలిగి ఉండాలని, అన్ని రకాల వెహికిల్ లు ఖచ్చితంగా ఇన్సూరెన్స్ చేయించుకుకోవాలని సూచించారు. టాటా ఏస్ ఆటోలలో కూలీలను పరిమితికి మించి తీసుకు వెళ్లరాదని, ట్రాక్టర్ లలో వ్యవసాయ కూలీలను తీసుకు వెళ్లకూడదని చెప్పారు. అనంతరం ప్రదర్శనల్లో గెలిచిన విద్యార్థులకు త్వరలో జడ్చర్ల కు రానున్న మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా బహుమతులు అందజేసేలా చూస్తామని ఎంవిఐ వాసుదేవ రావు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్, విజయలక్ష్మి చిన్న గోపాల్, మంగమ్మ సుమిత్ర, హేమలత,సాహిత్య, ఉదయ, హఫీజ్, వేణుగోపాల్ పాల్గొన్నారు.




## ఆరు గ్యారెంటీ లు ఆశపెట్టి

# అమలు చేయకుండ ఆ ఊసే మరిచిన రాష్ట్ర ప్రభుత్వం

**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి జనవరి 06:** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం లోని నాగుల పేట గ్రామంలో బిజెపి రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు జరిగిన బిజెపి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర ఓ బి సి మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కామారెడ్డి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చేస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం దాటిపోతున్నా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అదే విధంగా రెండు లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేయకపోవడం కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడం పెన్షన్ 4 వేలకు పెంచుతామని ఊసే ఎత్తకపోవడం ఎలక్షన్ల సమయంలో ఓట్ల కోసం హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పడ్డ ఆ తర్వాత హామీలన్నీ రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందని తీవ్రంగా మండిపడ్డారు జనవరి 7 వ తేదిన రాష్ట్ర స్థాయిలో అన్ని మండల ఆఫీసుల్లో వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు, ఇట్టి కార్యక్రమానికి నియోజకవర్గ కన్వీనర్ సుఖేందర్, యాదగిరి, నరేందర్ రెడ్డి, మండల ప్రెసిడెంట్ విజయ్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## జాతీయ బిసి యువజన సంఘం మండల కమిటీ నియామకం




**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి జనవరి 06:** జాతీయ బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ ఎల్లారెడ్డి పేట మండల కమిటీని నియమిస్తూ ప్రకటన విడుదల చేశారు. ఎల్లారెడ్డి పేట మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన పందిర్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గుండారం గ్రామానికి చెందిన సిద్దాల బాలయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎల్లారెడ్డి పేట గ్రామానికి చెందిన మానుక రాజు, కార్యదర్శులుగా దుమల గ్రామానికి చెందిన రగుడు బాబు గొల్లపల్లి గ్రామానికి చెందిన చిర్ల రాజు, సహకార కార్యదర్శిగా బండ లింగంపల్లి గ్రామానికి చెందిన బాలరాజు రమేష్, కోశాధికారిగా వెంకటాపూర్ గ్రామానికి చెందిన దుంపల పల్లి రాజు, మండల గౌరవ అధ్యక్షులు గా గొల్లపల్లి గ్రామానికి చెందిన పొత్తూరి శివ నీ నియమించారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండలం గౌరవ అధ్యక్షులు ప్రశాంత్ వేములవాడ రూరల్ మండల ఉపాధ్యక్షులు వంగ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కంబాళాపురం లో రోడ్డు ప్రమాదం ఒకరు మృతి మరొకరికి గాయాలు

**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 06** శ్రీరంగాపురం మండలం కంబాళాపురం గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులను గుర్తు తెలియని వాహనం ఢీ కొనగా ఒక వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా,మరొక వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో అంబులెన్స్ లో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు వాహనదారులు శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తులుగా గుర్తించడం జరిగిందని తెలిపారు

## ఎల్లారెడ్డి పేటలో బిఆర్ఎస్ పార్టీ ధర్నా రాస్తారోకో





ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి జనవరి 06:** సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన ఎకరాకు 15 వేల రైతు భరోసాను ఇస్తానన్న హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ధర్నా రాస్తా రోకో నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఎల్లారెడ్డి పేట తహసీల్దార్ రామచంద్రం కు మెమొరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి చీటి లక్ష్మణ్ రావు, ఫ్యాక్స్ ఛైర్మెన్ కృష్ణారెడ్డి తో పాటు మండలంలోని పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాల మహానాడు

# నాయకుల ముందస్తు అరెస్టులు



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి జనవరి 06:** భారతీయ జనతా పార్టీ కార్యాలయాల ముట్టడి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మాల మహానాడు కమిటీ పిలుపుమేరకు ఎల్లారెడ్డి పేట మండలంలో మాల మహానాడు నాయకులను సోమవారం తెల్లవారుజామున ఎల్లారెడ్డి పేట పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి అదుపులోకి తీసుకున్నారు. మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రొడ్డ రామచంద్రం తో పాటు రాష్ట్ర అధికార ప్రతినిధి ఎడ్ల రాజకుమార్ లను ఎల్లారెడ్డి పేట పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రొడ్డ రామచంద్రం మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల అవమానకరంగా మాట్లాడిన బిజెపి నాయకులు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే ఆయన మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర హోం మంత్రి అమిత్ షా భర్త రఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు . కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాలలను అనగతొక్కాలని చూస్తుందని అరెస్టులు మాలలకు కొత్త కాదన్నారు. అమిత్ షా మాలలకు క్షమాపణ చెప్పాలని లేదంటే మాలల ఆందోళన కొనసాగుతుందని రోడ్డ రామచంద్రం హెచ్చరించారు.

## కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలు-ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 06:** కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. పెద్ద మందడి మండలం బుగ్గపల్లి తండాలో సోమవారం ఆయన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గిరిజన మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ లు నిరుపేదలందరికీ ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రభుత్వ పథకాలు గ్రామాల్లోని నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్,మాజీ జడ్పీటిసి వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ సత్య రెడ్డి, రామచంద్రయ్య గౌడ్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,రమేష్ యాదవ్,స్థానిక నాయకుడు గోపాల్ నాయక్,గట్టు యాదవ్ టైలర్ రవి,రాఘవేందర్, బాలు,మంగ్యానాయక్,భీమ్ సింగ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయుల మేధో శక్తిని పెంపొందించే విధంగా ఉండాలి

మండల విద్యాధికారి ఎస్ జయ రాములు



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 06:** పెబ్బేరు పట్టణంలో జడ్పీ హెచ్ ఎస్ లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి ఎస్ జయరాములు మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్ లు ఉపాధ్యాయుల్లో ఉన్న సందేహాలను నివృత్తి పరిచేలా ఉండాలని,ప్రతి ఉపాధ్యాయుడు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ లో పాల్గొని విద్యలో వివిధ నైపుణ్యాలు నేర్చుకోవాలని, మారుతున్న కాలానుగుణంగా మార్పులకు అనుగుణంగా విద్యలో మేలు కోవాలి నేర్చుకోవాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ విష్ణువర్ధన్ రావు,గుమ్మడం కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ వి.నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ నాయకుల నిరసన కార్యక్రమం



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 06:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశాల తో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సింగిల్ విండో ఛైర్మన్ జగన్నాథం నాయుడు మాట్లాడుతూ తమ బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేసి,రైతును రాజుగా చేస్తే,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతును అడుక్కునే పరిస్థితికి తీసుకువచ్చారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో ప్రకటించిన పథకాలన్నీ అమలు పరచాలని బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు గౌడ్ నాయక్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్ వెంకటస్వామి, మాజీ కో ఆప్షన్ నెంబర్ ఆరిఫ్,మాజీ సర్పంచులు సత్యనారాయణ యాదవ్,రాధాకృష్ణ, బక్కన్న, సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి జలీల్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ పర్వతాలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ నూతన డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ




**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం మండలం ప్రతినిధి జనవరి 06:** స్థానిక మండల వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖాధికారి హనుమంతు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణు వర్ధన్ రెడ్డి చేతుల మీదుగా టీఎస్ యుటిఎఫ్ నూతన డైరీ క్యాలెండర్ లను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి హనుమంతు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు పునరంకితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు కురుమన్న,ప్రధాన కార్యదర్శి చిన్నస్వామి మరియు తిమ్మప్ప, శ్రీనివాస్ గౌడ్, సమ్రిన్, రమేష్, శివశంకర్, వెంకటస్వామి, నరసింహ, ఆంజనేయులు, నవీన్,రవి, వెంకటేష్ ,కొండలయ్య,నరేష్, మేఘా రెడ్డి,మోహన్ రాజు,కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కట్కూరి రామచంద్ర రెడ్డి పోరాటం అనిర్వచనీయం

.... ఎమ్మెల్యే కే సాంబశివరావు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 06:** సిపిఐ పార్టీ నాయకుడు స్వాతంత్ర సమరయోధుడు మాజీ ఎమ్మెల్యే కట్కూరి రామచంద్రా రెడ్డి పోరాటం అనిర్వచనీయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కునమనేని సాంబశివరావు అన్నారు. కట్కూరి రామచంద్రారెడ్డి 43 వ వర్ధంతిని పురస్కరించుకొని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు లోని కట్కూరి దంపతుల విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటాలు నిర్వహించిన మహనీయులు కట్కూరి రామచంద్ర రెడ్డి అని కొనియాడారు. కట్కూరి స్ఫూర్తితో ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చెక్క వెంకటేష్ ఆలేరు యాదగిరిగుట్ట మండల కార్యదర్శులు కనకయ్య మహేందర్ పరుష రాములు ఆంజనేయులు దార బోదయ్య గొట్టి పాముల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మండల శాఖ ఆధ్వర్యంలో టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 06:** టీఎస్ యుటిఎఫ్ ఆలేరు మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ తో పాటు డైరీ ని ఆలేరు మండల విద్యాధికారి ఏ లక్ష్మీ చేతుల మీదుగా సోమవారం స్థానిక ఎంఆర్సి కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఆ సంఘం మండల కార్యవర్గ సభ్యులు తహసిల్దార్ కార్యాలయం ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలీస్ స్టేషన్ జడ్పి హెచ్ ఎస్ బాలుర బాలికల పాఠశాలల్లో క్యాలెండర్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఎర్రగోల వెంకటేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి ఎండి సయ్యద్ కోశాధికారి జూకంటి అంజయ్య సభ్యులు భాస్కరా చారి సత్యనారాయణ సిద్ధేశ్వర్ పరమేశ్వర్ టీఏపిఆర్పిఏ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి బాలరాజు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి లకు మద్దతు తెలిపిన జమ్మికుంట నాయకులను అరెస్ట్ చేసిన హైదరాబాద్ పోలీసులు



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 06:** తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు లకు మద్దతుగా హైదరాబాద్ కు వెళ్లిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు ను మాదాపూర్ పోలీసులు అరెస్టు చేసి మోఖిలా పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్టైన వారిలో జమ్మికుంట పీ ఏ సీ ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ హుజూరాబాద్ ఎం పీ పి సురేందర్ రెడ్డి, హుజూరాబాద్ పీ ఏ సి ఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి ,పొనగంటి శ్రీదర్,పనికారి రమేశ్,రాజు, ప్రవీణ్, వీరితో పాటు 40 మందిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితులు



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి జనవరి 06:** మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన రామ నర్సయ్య కుటుంబానికి అండగా తోటి స్నేహితులు నిలిచారు. 2000 - 2001 లో పదవ తరగతి పూర్తి చేసుకున్న తన చిన్న నాటి స్నేహితులు అందరు కలిసి 58000 రూపాయలను వారు జమ చేసి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా సోమవారం రోజున అందించారు. పిల్లల పై చదువుల్లో కూడా తమవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అందరితో ఆప్యాయంగా ఉంటూ అకస్మాత్తుగా మృతి చెందడంతో ఒక మంచి మిత్రున్ని కోల్పోయామని భావోద్వేగానికి లోనయ్యారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుల మహా కళా ప్రదర్శన



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 06:** హైదరాబాద్ లో ఫిబ్రవరి 7 న జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల మహాకళ ప్రదర్శన విజయవంతం చేయడంలో భాగంగా సోమవారం కరీంనగర్ జిల్లా మాన కొండూరు నియోజకవర్గం మాన కొండూరు మండల కేంద్రానికి విచ్చేసిన వెయ్యి గొంతులు, లక్ష డబ్బుల కళా బృందానికి ఘనంగా స్వాగతం పలికి సమావేశం నిర్వహించారు . ఈ సమావేశం ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి తుంగ ఆంజనేయులు మాదిగ మాన కొండూరు మండల ఇంచార్జి ఎలకపల్లి పౌలు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు . ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రామంచ భరత్ మాదిగ వెయ్యి గొంతులు, లక్ష డబ్బులు సమన్వయ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎంఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజన్ వెంకట్ స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ హాజరై మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన తర్వాత కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేయకుండా మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తుందని దానికి నిరసనగా మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న కళాకారుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుంది అని అన్నారు . ఇప్పటికైనా రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి 30 సంవత్సరాల మాదిగల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు, లేని పక్షంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) ఎమ్మెస్పి రాష్ట్ర నాయకులు ఆడెపు నర్సయ్య మాదిగ ఎమ్మెస్పి కేశవ పట్నం మండల అధ్యక్షులు కలగోట సమ్మయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ కేశవపట్నం అధికార ప్రతినిధి కోడూరి మహేందర్ మాదిగ తిమ్మాపూర్ మండలం అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ అల్వాల సంపత్ మాదిగ దావు అనిల్ మాదిగ బెజ్జంకి మండలం ఇంచార్జి జనగాం శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాతంగి జితేందర్ మాదిగ కొండ్ర వెంకటస్వామి మాదిగ రామగిరి సుమన్ మాదిగ ఎమ్మార్పీఎస్ పాల్గొన్నారు. కళా మండలి మాన కొండూరు మండల అధ్యక్షులుగా నక్క మల్లేష్ మాదిగ కేశవ పట్నం కళా మండలి మండల అధ్యక్షునిగా చల్లూరి రాజేందర్ మాదిగ ఉప కులాల కళా మండలి ఇన్చార్జి లుగా పానేటి దుర్గయ్య నూనె మల్లయ్య లను నియమించారు

## మహాదేవపూర్ లో కోతల బీభత్సం గురించి ఫారెస్టు అధికారికి వినతి పత్రం అందజేత



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి జనవరి 06:** మహాదేవపూర్ మండల కేంద్రంలో కోతులు చాలా బీభత్సం సృష్టిస్తున్నాయని వీటి దాడిలో కొందరు కాళ్లు చేతులు విరిగి ఆసుపత్రి పాలయ్యారని కిరాణ కూరగాయల దుకాణాల్లో పలు వస్తువులు నష్టం చేస్తున్నాయని కావున వీటి బారి నుండి ప్రజలను కాపాడాలని ఫారెస్టు అధికారి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ముస్లిం హక్కుల పోరాట సమితి వైస్ ప్రెసిడెంట్ ఆమీన్ కమిటీ సభ్యులు అయుబుద్దిన్ ఇనాయత్ అలీ ఖామర్ భాష ఇంతియాజ్ సయ్యద్ సాజిద్ అలీ తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ అభివృద్ధికి శాయ శక్తులా కృషి చేస్తా

– ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 06 :**ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి శాయ శక్తులా కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం డాక్టర్ ఎఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని టిఎస్ ఐఐసి కాలనీ లో 30 లక్షల నిధులతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ఎఇ కీర్తి బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భీమారం మండల కేంద్రంలో సిఎం రేవంత్ రెడ్డి

# భట్టి పొన్నం ఆది శ్రీనివాస్ ల చిత్ర పటాలకు క్షీరాభిషేకం



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 06:** భీమారం మండల కేంద్రంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు చేసిన సందర్భంగా సి ఎం రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ సంక్షేమ %ఆ% రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ల చిత్ర పటాలకు భీమారం మండల స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బక్కురి నరేష్, తాజా మాజీ సర్పంచ్ చెక్క పెల్లి అరుణ,ఉప సర్పంచ్ బస్వర్జుల రాజు,మాజీ ఎంపీటీసీ,పల్లి అర్జున్, రాజా బోస్,అరె నర్సయ్య ,గుండేటి సత్యనారాయణ, బొమ్మెన ప్రశాంత్, పల్లి భీమయ్య, చెక్క పెల్లి శంకర్, పెద్దిరెడ్డి స్వామి సురుకంటి రాజారెడ్డి, దువ్వాస గంగాధర్, గంట గంగరాజం, చుక్క తిరుపతి, కొత్త పెల్లి అజయ్, అడ్లగట్ట ప్రేమ్, సుమలత, మాజీ సర్పంచ్ బాలసాని లహరిక, గుగ్గిళ్ళ గంగాధర్, చెట్పెల్లి నాగరాజ్, అవ సాగర్, పుట్ట రాజేందర్, అవ్వ శంకర్, ఉత్కం శంకర్, పెద్దిరెడ్డి స్వామి రెడ్డి, ఎండి రఫీ గ్రామ యువజన సంఘాల నాయకులు,మహిళా సంఘాల సభ్యులు రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## కాలనీ సమస్యలు తప్పక

# పరిష్కరిస్తా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 06 :**తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం కాప్రా డివిజన్ పరిధిలోని సిఎస్ నగర్ లో పర్యటించి అక్కడి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రోడ్డు మరియు డ్రైనేజీ వ్యవస్థ స్ట్రీట్ లైట్ మొదలైన సమస్యలు పరిష్కరించాలని కాలనీ వాసులు కోరారు.అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, కాలనీ ప్రెసిడెంట్ పూజ ,వైస్ ప్రెసిడెంట్ రామ్ చందర్, కోశాధికారి లక్ష్మి ప్రియ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, కమిటీ సభ్యులు మోహన్ రావు, రామ తులసి రామ్ చందర్, శ్రీకాంత్ గౌడ్, కాశీ, బారాస పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 33/11 కేవీ సబ్ స్టేషన్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి జనవరి 06 :** ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టి అమలు పరచిన ప్రతి సంక్షేమ పథకం ప్రతి గడపకు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో 33/11కేవీ సబ్ స్టేషన్ కు భూమి పూజ కార్యక్రమనికి కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ ప్రజలతో కలిసి పూజ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అధికారులు, గ్రామస్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### ప్రజావాణిలో నీటి సమస్యలపై హెచ్ ఎం డబ్ల్యూఎస్ ఎస్ బి

# అధికారులను నిలదీసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 06 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వాటర్ వర్క్స్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ఆదర్శ నగర్, దేవభూమి నగర్, మెట్ కాన్ గూడ, శారదా కాలనీ, కెకె ఎమ్ నగర్, రాజీవ్ గాంధీ నగర్, కళావతి నగర్, శ్రీవేను ఎంక్లవ్, చింతల్ సూరారం కాలనీ, జగద్గిరిగుట్ట లో నీళ్లు లో ప్రెజర్ మరియు సరిపడే త్రాగు నీటి సమస్యలపై జనరల్ మేనేజర్ అశోక్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అధికారులను నిలదీసి...ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా చూడాలన్నారు. అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజల సంక్షేమం కోసమే అన్నారు.ప్రజావాణిలో వచ్చిన సమస్య పరిష్కరించే ప్రయత్నం చేసి ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన విధానం అధికారులు మర్చిపోయి.. ఈ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలనీ చూస్తే సహించేది లేదని హెచ్చరించారు .మళ్లీ ఈ విధంగా చేస్తే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని .. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ (హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి) అధికారుల పై మండిపడ్డారు


### అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు

# చర్యలు తీసుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు

**ఉప్పల్ సర్కిల్ లో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులు**

**అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చర్యలు చేపట్టరా.?**

**షణ్ముఖ వెలుగు ఉప్పల్ ప్రతినిధి జనవరి 06:** ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ లో అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని మున్సిపల్ అధికారులకు తెలిపినా పట్టించుకోకుండా అక్రమ నిర్మాదారులకు వత్తాసు పలుకుతూ అక్రమాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారుల పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడంతో భారీగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. రామాంతపూర్ ఇంటి నెంబర్ 3-5-84 ఇందిరానగర్ కార్పొరేటర్ ఇంటి ఎదురుగానే జి ప్లస్ త్రీ అనుమతులు తీసుకొని ఐదు అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేసినా వివిధ దినపత్రికలో కథనాలు వచ్చిన తర్వాత అధికారులు నోటీసులు ఇచ్చి తూతూ మంత్రంగా కూల్చివేసి తమ పని అయిపోయిందని చేతులు దులుపుకున్నారని, అంతటితో ఆ అక్రమ నిర్మాణం ఆగకుండా యధావిధిగా నిర్మాణం చేపడుతున్న ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్టు ఉంటున్నారు.ఎక్కడ కూడా సెట్ బ్యాక్ లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్నారని స్థానికులు తెలిపారు.
ఉప్పల్ సర్కిల్ పరిధిలోనే అనేక అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని అధికారులకు తెలిపినా పట్టించుకోకుండా ఉంటున్నారంటే అక్రమ నిర్మాణ దారులతో అధికారులు లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నారా.? అనే అనుమానం ప్రజలు కలుగుతుంది మున్సిపల్ శాఖ మంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నా కూడా అక్రమ నిర్మాణాల దారుల కు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అక్రమాలపై ఎన్నో పోరాటాలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ అధికారం చేపట్టాక మున్సిపల్ శాఖ అధికారులపై అక్రమ నిర్మాణ దారులకు వత్తాసు పలుకుతున్న అధికారులపై ఫిర్యాదులు చేసినా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనక అంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే ఫిర్యాదు అందిన వెంటనే చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి చెప్పిన ఉప్పల్ సర్కిల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై పలుమార్లు ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ కి వినతి పత్రాలు సమర్పించిన అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపిన చూసి చూడనట్టు అధికారులు అసలు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణ దారులకు వత్తాసు పలుకుతున్న అధికారులపై ఉన్నతాధికారుల చర్యలు తీసుకోవాలని ఉప్పల్ సర్కిల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



TS-bPASS

GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
TS-bPASS - BUILDING PERMIT ORDER

To,
Sri. SAVULLA SRINIVASAN
S/o LATE SAVULLU KASAIAH
R/O H.NO.3-5-84, INDIRA NAGAR,
RAMANTHAPUR VILLAGE, UPPAL MANDAL,
MEDCHAL-MALKAJGIRI DISTRICT.

| | |
|---|---|
| FILE No. | 152849/GHMC/6357/2022 |
| PERMIT No. | 152849/3702/GHMC/2022 |
| DATE | 23-03-2022 |

Sir/Madam,

Sub : Greater Hyderabad Municipal Corporation - Construction of Individual Residential Building consisting of Stilt For Parking + 3 Upper Floor to an extent of 250.84 Sq.Meters (300 Sq.Yds) situated at Plot No/House No: HOUSE NO.3-5-84 AND HOUSE NO.3-5-84/NR ON PLOT NO.22, Street/Road: INDIRA NAGAR, Locality: INDIRA NAGAR, Survey No: 40 AND 41, Ramanthapur Khalsa(V), Uppal Circle 2, LB Nagar Zone, Uppal(M), GHMC, Medchal - Malkajgiri(Dist)–Building Permission-Instant Approval Issued – Reg.

Ref : 1. Your Application 152849/GHMC/6357/2022 dated: 23-03-2022
2. G.O.Ms.No.168 MA&UD, dt.07-04-2012 and its time to time amendments.

Your application for individual Residential building permission submitted in the reference cited has been sanctioned based on the Self Certification given by you as detailed below and subject to conditions mentioned therein:

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| A | APPLICANT DETAILS | | | | | | | |
| 1 | Name | Sri. SAVULLA SRINIVASAN | | | | | | |
| B | SITE DETAILS | | | | | | | |
| 1 | Survey No | 40 AND 41 | | | | | | |
| 2 | Plot No/House No | HOUSE NO.3-5-84 AND HOUSE NO.3-5-84/NR ON PLOT NO.22 | | | | | | |
| 3 | Approved Building Plan | PROC NO.44/85 , DATE:- 6/6/1985 | | | | | | |
| 4 | Street/Road | INDIRA NAGAR | | | | | | |
| 5 | Locality | INDIRA NAGAR | | | | | | |
| 6 | Village Name | Ramanthapur Khalsa | | | | | | |
| 7 | Circle Name | Uppal Circle 2 | | | | | | |
| 8 | Mandal Name | Uppal | | | | | | |
| 9 | Zone Name | LB Nagar Zone | | | | | | |
| 10 | District Name | Medchal - Malkajgiri | | | | | | |
| C | DETAILS OF PERMISSION SANCTIONED | | | | | | | |
| 1 | Extent of Plot | 250.84 Sq.Mtrs (300 Sq.Yds) | | | | | | |
| 2 | Road Affected Area | 0 Sq. Yards | | | | | | |
| 3 | Net Plot Area | 300.0 Sq. Yards | | | | | | |
| 4 | Floors | | Ground Floor | Upper Floor/s | | Parking Floor/s | | |
| a | Use | Sub-use | Area(Sq. Yards) | No | Area(Sq. Yards) | Level | No. | Area (Sq. Yards) |
| b | Residential | Individual Residential Building | 0.0 | 3 | 537 | Stilt | 1 | 163.72 |
| 5 | No of floors | Stilt For Parking + 3 Upper Floor | | | | | | |
| 6 | Height | 9 Mts | | | | | | |
| 7 | Setbacks (Mts) | Front | | Rear | | Side-I | | Side-II |



**రాజకీయ నాయకుల కనుసైగలలో..**

రాజకీయ నాయకులు అండదండలతో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న అధికారులు చూసి చూడనట్టు ఉంటున్నారని, అక్రమ నిర్మాణాల దారులకు రాజకీయ నాయకులు అండదండలు పుష్కలంగా ఉండడంతో వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టి పోతుందని అధికారులు ఉన్నత అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా స్థానిక రాజకీయ నాయకుల ఆదేశాల కే విలువను ఇవ్వడంతో పాటు వాళ్లతో అంతర్గత ఒప్పందాలు చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

# ఒక్క విద్యార్థి కూడా లేని 2097 పాఠశాలలు

**హైదరాబాద్ :** దేశంలో విద్యా వ్యవస్థ రోజు రోజుకు మరింత దిగజారిపోతున్నట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇటీవల యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (యూడీఐఎస్ఈ) ప్లస్ ఒక నివేదిక రిలీజ్ చేసింది. అందులో ఆసక్తి గొలిపే వాస్తవాలు వెలుగు చూశాయి. ఒక వైపు వసతి గృహాలు, మరో వైపు గురుకులాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ విద్యా విధానాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని చెప్తున్న అధికారులకు సాధారణ పాఠశాలల్లో విద్యార్థులు లేకపోవడం ఇబ్బందిగా మారుతోంది. గురుకులాల కోసం కార్పొరేట్ స్థాయిలో భవనాలను నిర్మించి పేద, మధ్య తరగతి పిల్లలకు విద్య అందిస్తోంది. ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ విద్యా వ్యవస్థను మారుస్తామని చెప్తున్న ప్రభుత్వాధికారులకు కొన్ని పాఠశాలలు తలనొప్పిగా మారాయి. తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల విద్య మరింత దిగజారుతుందనేందుకు నిదర్శనంగా 2,000 పాఠశాలల్లో విద్యార్థులు లేరని ఖాళీ తరగతి గదులు మాత్రమే ఉన్నాయని విద్యా మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా నివేదిక చెప్తోంది.2023-24కి సంబంధించిన జఆమోఇ ప్లస్ నివేదిక ప్రకారం.. మొత్తం 2,097 పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా లేదని పేర్కొంది. ఇది రాష్ట్రంలో పాఠశాల విద్య పరిస్థితిని హైలైట్ చేస్తుంది. పశ్చిమ బెంగాల్ 3,254, రాజస్తాన్ 2,167 పాఠశాలల తర్వాత జీరో ఎన్‌రోల్‌మెంట్‌లతో అధిక సంఖ్యలో పాఠశాలలతో తెలంగాణ దేశంలోనే మూడో రాష్ట్రంగా నిలిచింది. జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్నప్పటికీ, పాఠశాలల్లో 2,000 మంది ఉపాధ్యాయులు ఉన్నారు.మొత్తం 88,429 మంది విద్యార్థులతో 5,985 పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు ఉన్నాడని వెలుగులోకి వచ్చిన మరో ఆశ్చర్యకరమైన సమాచారం. 2023-24 విద్యా సంవత్సరంలో అన్ని మేనేజ్‌మెంట్ల కింద మొత్తం 72,93,644 మంది విద్యార్థులు, 3,41,460 మంది టీచర్లతో రాష్ట్రం 42,901 పాఠశాలలకు నిలయంగా మారింది. ఇంకా, ప్రభుత్వ పాఠశాలల్లో 2021-22లో 33,03,699 నుంచి 2022-23లో 30,09,212కి 2023-24 విద్యా సంవత్సరంలో 27,79,713కి తగ్గింది.రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాల స్థాయి వరకు సున్నా డ్రాపౌట్ రేటు నమోదైంది. అయినప్పటికీ సెకండరీ స్థాయిలో 13.3 శాతం బాలురు, 9.5 శాతం బాలికలు పాఠశాలకు రావడం మానివేయడంతో డ్రాపౌట్ రేటు 11.4 శాతానికి పెరిగింది. పై స్థాయికి వెళ్లేందుకు విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు. ఇంకా, 42,901 పాఠశాలల్లో 11.8 శాతం 10 కంటే తక్కువ విద్యార్థుల నమోదు చేసింది కేవలం 8.7 శాతం పాఠశాలల్లో మాత్రమే 500 కంటే ఎక్కువ మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు.బాలికలు, బాలురకు మరుగుదొడ్లు లేని పాఠశాలల గురించి కూడా నివేదిక పేర్కొంది. 29,383 బాలికల పాఠశాలల్లో 2,017 మరుగుదొడ్లు లేవని, మిగిలిన వాటిలో 2,277 మరుగుదొడ్లు పనిచేయడం లేదని, బాలుర విషయానికొస్తే 28,689 పాఠశాలల్లో 4,823 పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవని, 2,618 పాఠశాలల్లో నిరుపయోగంగా ఉన్నాయని తెలిపింది.





### తెలంగాణ లో రైతులకు అండగా
### రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జనవరి 06:** ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 వ తేదీ నుంచి అమలు చేయబోతున్న రైతు రుణ మాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ భీమారం మండల కేంద్రంలో టపాకాయలు కాల్చుతు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నీరటి మల్లేశం, మండల ఉపాధ్యక్షులు పుప్పాల కొమురయ్య, తోకల నరసయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజారెడ్డి, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి సయ్యద్, మండల అధికార ప్రతినిధి ఏనుగంటి హరీష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి గణేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ భూరం అరుణ్ సీనియర్ నాయకులు నర్సింగరావు, తాజా మాజీ సర్పంచ్ లు లచ్చునాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు బక్కురి నరేష్, బొమ్మెన ప్రశాంత్, పల్లి భీమయ్య, చెక్క పెల్లి శంకర్, సురుకంటి రాజారెడ్డి, దువ్వాస గంగాధర్, గంట గంగరాజం, చుక్క తిరుపతి, కొత్తపెల్లి అజయ్, అడ్లగట్ట ప్రేమ్, సుమలత, మాజీ సర్పంచ్ బాలసాని లహరిక, గుగ్గిళ్ళ గంగాధర్, మొగుళ్ళ మధు, చెట్పెల్లి నాగరాజ్, అవ సాగర్, పుట్ట రాజేందర్,జిన్నా వినీత్, అవ శంకర్, ఉత్కం శంకర్, పెద్దిరెడ్డి స్వామి, ఎర్రల రాజేష్, పెద్దులు మధు, మనోజ్, ఎండి రఫీ మహిళలు, రైతులు, కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు.

### చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను
### వర్చువల్ గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ






**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 06:** ఆధునాతన, అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించారు. వందల కోట్ల రూపాయలతో నిర్మించిన రైల్వే టెర్మినల్ ను ప్రధాని మోది ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్సింగ్ విధానంలో ప్రారంభించి, అందుబాటులోకి తీసుకువచ్చారు. అనంతరం చర్లపల్లి నుండి తిరుపతి వెళ్లే రైలు ను జెండా ఊపి ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఈ టెర్మినల్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర గవర్నర్ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లతో పాటు వివిధ పార్టీల నాయకులు మేధావులు ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### సమగ్ర కుటుంబ సర్వే
### రెమ్యునరేషన్ ను త్వరగా చెల్లించాలి



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 06:** సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఎన్యుమరేటర్ లకు రెమ్యూనరేషన్ త్వరగా చెల్లించాలని కోరుతూ సోమవారం రోజున టిఆర్టిఎఫ్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు. సమగ్ర కుటుంబ సర్వే చేసి రెండు నెలలు గడుస్తున్నా సర్వే రెమ్యూనరేషన్ ఇంత వరకు చెల్లించడం లేదని ఇప్పటికైనా తొందరగా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేష్, టిఆర్టిఎఫ్ మండల అధ్యక్షుడు రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాజరత్నం, మండల బాధ్యులు శివరాం, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్వతి దేవిగా కాజల్ అగర్వాల్..

## 'కన్నప్ప' నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్


మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. విష్ణు సరసన ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తుంది. హిస్టారికల్ కం మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు మోహన్ లాల్, శరత్ కుమార్ తదితర ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా స్టార్ బ్యూటీ కాజల్ అగర్వాల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ శివుడి భార్య పార్వతి దేవిగా కనిపించబోతుంది. "ముల్లోకాలు ఏలే తల్లి ! భక్తుల్ని ఆదుకునే త్రిశక్తి ! శ్రీ కాళ హస్తిలో వెలసిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక !" అంటూ ఫస్ట్ లుక్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమాలో పరమశివుడి పాత్రలో అక్షయ్ కుమార్ నటిస్తుండగా.. పార్వతి పాత్రలో కాజల్ నటిస్తున్నట్లు వెల్లడించింది.




# డైలమాకు చెక్..

## అజిత్‌కుమార్ గుడ్ బ్యాడ్ అగ్లీ థియేటర్లలోకి వచ్చేది అప్పుడే

అభిమానులను ఊపిరాడకుండా చేసేందుకు బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టిన యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ స్టార్ యాక్టర్ అజిత్ కుమార్ ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి గుడ్ బ్యాడ్ అగ్లీ అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. టాలీవుడ్ టాప్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఈ మూవీ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోంది. ఈ చిత్రం పొంగళ్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుందని వార్తలు వచ్చినా.. రిలీజ్ విషయంలో డైలామా కొనసాగుతూనే ఉంది. ఫైనల్‌గా మేకర్స్ విడుదలపై క్లారిటీ ఇచ్చేశారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటిస్తూ కొత్త లుక్ ఒకటి షేర్ చేశారు. వేరే లెవల్ ఎంటర్‌టైన్‌మెంట్ కోసం డేట్ లాక్ చేశాం.. అంటూ లాంచ్ చేసిన పోస్టర్‌లో అజిత్ కుమార్ చేతిలో పిస్తోల్ పట్టుకొని సాల్ట్ పెప్పర్ స్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నాడు. ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. యోగిబాబు, రాహుల్ దేవ్, అర్జున్ దాస్, సునీల్, ప్రభు ఇతక కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అజిత్ కుమార్ దీంతోపాటు మగిజ్ తిరుమేని డైరెక్షన్‌లో విదాముయార్చి సినిమా కూడా చేస్తున్నాడు. అజిత్ సార్ నాకు ఈ జీవితకాల అవకాశాన్ని అందించినందుకు ధన్యవాదాలు. నా కల నెరవేరింది. చివరి రోజు షూటింగ్.. ఎంత అందమైన ప్రయాణం..లవ్ యూ సో మచ్ సార్ అంటూ అధిక్ రవిచంద్రన్ షేర్ చేసిన వీడియో, ఫొటో ఇప్పటికే నెట్టింట రౌండప్ చేస్తూ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి




# ట్రోల్స్‌తో డిప్రెషన్‌లోకి వెళ్లిపోయాను

## మీనాక్షి చౌదరి షాకింగ్ కామెంట్స్

ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్న భామల్లో ఒకరు మీనాక్షి చౌదరి ఈ బ్యూటీ గతేడాది దళపతి విజయ్‌తో ది గోట్ సినిమాలో మెరిసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత లక్కీ భాస్కర్‌తో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది. అయితే ది గోట్ సినిమా ఈ బ్యూటీ మాత్రం ఆశించిన స్థాయిలో బ్రేక్ ఇవ్వలేకపోయింది. త్వరలోనే అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్ హీరోగా రాబోతున్న సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకులకు హాయ్ చెప్పనుంది. ఈ సినిమా జనవరి 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషనల్ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి తన లైఫ్‌లో ఎదుర్కొన్న కష్టతరమైన విషయాన్ని ఒకటి షేర్ చేసుకుంది. విజయ్‌తో కలిసి నటించిన ది గోట్ సినిమా విడుదలయ్యాక నా నటనపై ఆన్‌లైన్‌లో చాలా ట్రోల్స్ వచ్చాయి. ఈ ట్రోల్స్‌తో వారంపాటు నేను డిప్రెషన్‌లోకి వెళ్లేలా చేశాయంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మీనాక్షి చౌదరి మరోవైపు జాతిరత్నాలు హీరో నవీన్ పొలిశెట్టితో కలిసి అనగనగా ఒక రాజు సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇటీవలే ఈ మూవీ నుంచి విడుదల చేసిన వెడ్డింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.



# హాలీవుడ్ స్టైల్‌లో యశ్ బాస్..

## టాక్సిక్ ఫస్ట్ లుక్ లాంచ్ టైం ఫిక్స్

కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత కన్నడ స్టార్ హీరో యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం టాక్సిక్ పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ ట్యాగ్‌లైన్‌తో వస్తోంది. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. చాలా రోజుల తర్వాత ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్తను షేర్ చేశాడు యశ్. టాక్సిక్ ఫస్ట్ లుక్‌ను జనవరి 8న లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు. వింటేజ్ టాక్సీ, రౌండప్ క్యాప్ పెట్టుకున్న యశ్ ప్రీ లుక్ ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. లేడీ సూపర్ స్టార్ నయనతార, బాలీవుడ్ నటి హ్యూమా ఖురేషి, తారా సుటారియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. బ్రదర్-సిస్టర్ కథతో 1970స్ గోవా, కర్ణాటక బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా సాగనుందని ఇన్‌సైడ్ టాక్. కథానుగుణంగా బెంగళూరు, శ్రీలంకలో టాక్సిక్ షూటింగ్ కొనసాగించనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ లాంటి గ్లోబల్ బ్లాక్ బస్టర్ ప్రాజెక్టు తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి.




On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com